
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 354 | గురువారం 20 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము

**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 20**

భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న గౌరవ రాష్ట్రపతికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర హెూం మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఏపీ దేవాదాయ శాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ ఎస్ వేంకటేశ్వర్ , జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, స్వాగతం పలికారు. అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం గౌరవ రాష్ట్రపతి ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ రాష్ట్రపతికి అమ్మవారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం తిరుమలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని, అనంతపురం డిఐజీ సీమోషీ ఘోష్, టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.





## బాబా బోధనలు మంచి పనుల కోసం ప్రేరణ ఇస్తూనే ఉంటాయి



- ఆకలితో ఉన్న వ్యక్తికి ఆధ్యాత్మికతను బోధించకండి.. ముందుగా సేవ చేయండి
- సేవా భావరణ ప్రేరణ చెందేందుకే ఇక్కడి వచ్చా
- జీవితంలో శాంతి ఎంతో ముఖ్యం
- సత్యసాయి బాబా జయంత్యుత్సవాల్లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ





**పుట్టపర్తి**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీవితం, ఆయన బోధించిన విలువలు మానవాళిని నెరవెంట నడిపిస్తూ, మంచి పనులు చేయడానికి నిరంతరం ప్రేరణనిస్తూనే ఉంటాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన గురువారం పుట్టపర్తి సాయికుల్వంత హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. శ్రీ సత్య సాయి బాబా బోధనల ప్రభావంతో తన హృదయాన్ని తాకిన అనుభూతులను పంచుకున్నారు. తాను ఎవరినీ బోధించటానికి రాలేదని, ఇక్కడి భక్తి, విలువలు, సేవా భావాన్ని -

మిగతా3లో

## ఆరేళ్ల తర్వాత కోర్టు మెట్లెక్కిన జగన్

- విచారణకు వ్యక్తిగతంగా హాజరు
- అక్రమాస్తుల కేసులో నాంపల్లి సీబీఐ కోర్టుకు వచ్చిన జగన్
- వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న జగన్ వినతిని తిరస్కరించిన కోర్టు
- సాధారణ ఎమ్మెల్యేగా కోర్టుకు హాజరైన మాజీ సీఎం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

వైసీపీ అధినేత జగన్ సుమారు ఆరేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సీబీఐ కోర్టు మెట్లెక్కారు. అక్ర మాస్తుల కేసుకు సంబంధించి హైదరా బాద్‌లోని నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట ఆయన వ్యక్తిగతంగా హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయిం పు పొందిన జగన్, ఎన్నికల అనంతరం కూడా అదే మినహాయింపును - మిగతా3లో

## వారంలో షెడ్యూల్




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు దశల్లో నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రణాళికలు రూపొందించింది. డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 20లోపు ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎలక్షన్ కమిషన్ తాజాగా జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించింది. ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా, ఎటువంటి లోపాలు లేకుండా చేపట్టాలని కలెక్టర్లకు ఈ సందర్భంగా కఠిన సూచనలు జారీ చేసింది. ఇటీవలే కేబినెట్ భేటీలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రజాపాలన వారోత్సవాలు పూర్తయిన - మిగతా3లో



- ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుంది
- మారేడుమిల్లి ఎన్‌కౌంటర్లలో మేం విజయం సాధించాం
- జూన్‌లో ఒక ఎక్స్ఛేంచ్ ఫైర్ జరిగింది
- సరెండర్ కావాలని గతంలోనే చెప్పాం
- రెండు ఆపరేషన్లలో అన్ని పోలీస్ విభాగాలు సక్సెస్‌గా పనిచేశాయి
- రాష్ట్రాన్ని, దేశాన్ని మావోయిస్టు రహితంగా మార్చుతాం
- డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

## ఆపరేషన్ సంభవ్ సక్సెస్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి/అల్లూరి**

ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైపిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. మొత్తం 50 మంది మావోయిస్టులను అరెస్టు చేశామన్నారు. రెండు ఆపరేషన్లలో అన్ని పోలీస్ విభాగాలు సక్సెస్‌గా పనిచేశాయన్నారు. ఆపరేషన్‌లో భారీ పేలుడు పదార్థాలు లభ్యమమైనట్లు డీజీపీ తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన - మిగతా3లో

# పరకామణి కేసు టార్గెట్ కరణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డేనా

**తిరుమల :** రెండు కీలక కేసులు. వాటి చుట్టే రచ్చ. తిరుమల శ్రీవారి కొండంత రాజకీయం. అటు పరకామణి చోరీ కేసు..ఇటు కల్తీ నెయ్యి ఇష్యూ..రెండూ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఎన్నికలకు ముందు పరకామణి వివాదం రచ్చకెక్కితే..ఎలక్షన్ అయిపోయాక కల్తీ నెయ్యి ఎపిసోడ్ కాక రేపుతూ వస్తోంది. ఫైనల్‌గా రెండు కీలక కేసుల్లో దర్యాప్తు నెక్ట్స్ లెవల్‌కు చేరుకుంటోంది. పరకామణి చోరీ కేసు జఠిలం అవుతోందా? కల్తీ నెయ్యి కేసు లాస్ట్ స్టేజ్‌లో ఉందా? ఈ రెండు కేసుల్లో ఆ ఇద్దరే టార్గెట్టా?రెండు కీలక కేసుల చుట్టూ కొండంత వివాదం అవుతోంది. అసలే కోట్లాది మంది భక్తులు విశ్వసించే తిరుమల శ్రీవారికి సంబంధించిన ఇష్యూస్. ఒకటి పరకామణి చోరీ కేసు. రెండోది కల్తీ నెయ్యి ఘటన. పరకామణి చోరీ కేసు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పెద్ద వివాదం అయింది. అప్పట్లో అది సెటిల్ అయినా లేటెస్ట్‌గా మూడు నెలల నుంచి పెద్ద చర్చగా కొనసాగుతోంది. పరకామణి చోరీ చేసిన వ్యక్తి ఆస్తుల జప్తు..అతని ఆస్తులపై ఏసీబీ దర్యాప్తు ఇలా రోజుకో డెవలప్‌మెంట్ జరుగుతుండగానే..సాక్షి సీఐ సతీష్ మృతి చెందడంతో కేసు కొత్త టర్న్ తీసుకున్నట్లు అటు సతీష్‌ది ఆత్మహత్య అని వైసీపీ..హత్య అని టీడీపీ డైలాగ్ వార్‌కు దిగుతున్నాయి. టీడీపీ ఓ అడుగు ముందుకేసి వైసీపీ నేతలు భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డే..సతీష్‌ను చంపించారని కూడా ఆరోపిస్తోంది. ఇంకా పోలీస్ దర్యాప్తు కొనసాగుతుండగానే..సతీష్ డెత్ మిస్టరీ చుట్టూ రాజకీయం రంకెళ్లు వేస్తోంది.మరోవైపు పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. విచారణకు హాజరయ్యేందుకు వెళ్తుండగా సీఐ సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో..ఈ కేసులో నిందితుడు రవికుమార్‌తో పాటు సాక్షులకు భద్రత కల్పించాలని హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణి చోరీ కేసు విచారణ ముగిసే వరకు సాక్ష్యులకు ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆర్డర్స్ ఇచ్చింది న్యాయస్థానం. అయితే వైసీపీ నేత భూమన కరుణాకరెడ్డి టార్గెట్‌గానే పరకామణి కేసు కొనసాగుతోందన్న టాక్ వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి..టీటీడీ పనితీరు బాలేదంటూ పదేపదే మీడియా ముందు వాలిపోతూ ఆరోపణలు, విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే గోశాల, విష్ణుమూర్తి విగ్రహం ఇష్యూలో భూమన టీటీడీపై సీరియస్ అలిగేషన్స్ చేశారు. ఆ తర్వాత ఆయనపై కేసులు, నోటీసులు, విచారణ అంటూ హడావుడి నడిచింది.అయితే భూమన ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే పరకామణి కేసును ప్రైవేటు సెటిల్‌మెంట్ చేశారని..నిందితుడు రవికుమార్ ఆస్తుల విషయంలో ఏదో గోల్‌మాల్ ఉందన్న ఆరోపణలు వ్యక్తం చేస్తోంది టీడీపీ. ఈ క్రమంలోనే సతీష్‌ది ఆత్మహత్య అంటూ భూమన చేసిన వ్యాఖ్యలను కూడా టీడీపీ అస్త్రంగా వాడుకుంటుంది. సతీష్‌ది హత్యా? ఆత్మహత్యా? లేక ఆకస్మిక మరణమా అని పోలీసులు తేల్చకముందే ఆత్మహత్య అని భూమన ఎలా చెప్పగలుగుతున్నారని ప్రశ్నిస్తోంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా పరకామణి కేసుపై రియాక్ట్ అయ్యారు. పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారించాలని ప్రభుత్వానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఇక తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై కూడా ఇప్పటికీ తీవ్ర దుమారం నడుస్తూనే ఉంది. గత ఎన్నికల తర్వాత వెలుగులోకి వచ్చిన కల్తీ నెయ్యి కేసు ఇప్పటికీ కాక రేపుతోంది. ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ అప్పన్న అరెస్ట్ అయ్యాడు. ఆయనను కస్టడీకి తీసుకుని సిట్ విచారించింది. వైవీతో సంబంధం ఎలా ఏర్పడింది? తిరుమల వ్యవహారాలతో మీకేం పని? అంటూ ఆరా తీసినట్లు తెలుస్తోంది. అప్పన్న బ్యాంకు ఖాతాలో రూ. 4.69 కోట్లు ఎలా జమయ్యాయని ప్రశ్నించినట్లు టాక్.తిరుమలకు నెయ్యి సప్లై..ఆర్డర్స్..వాటితో వైవీ సుబ్బారెడ్డికి ఏమైనా ప్రమేయం ఉందా అని కూపీ లాగారాట. ఇక ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డిని సిట్ విచారించింది. ఈ క్రమంలోనే వైవీ సుబ్బారెడ్డికి కూడా సిట్ నోటీసులు ఇచ్చింది. అనారోగ్యంగా ఉన్నట్లు వైవీ.. అధికారులకు ఇన్ఫామ్ చేయడంతో..సిట్ అధికారులు హైదరాబాద్‌లోని ఆయన ఇంటికే వెళ్లి విచారించాలని నిర్ణయించారు. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి ఏం చెప్పబోతున్నారు? ఆయన పీఏ చెప్పిన విషయాలపై సిట్ ఎలాంటి ప్రశ్నలు వేయనుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. సిట్ విచారణలో వైవీ సుబ్బారెడ్డి పాత్ర ఉందని తేలితే మాత్రం ఈ కేసులో సంచలనాలు పక్కా. కల్తీ నెయ్యి వివాదంపై ఇప్పటికే కూటమి, వైసీపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది.అయితే అటు పరకామణి కేసులో భూమన..ఇటు కల్తీ నెయ్యి కేసులో వైవీ సుబ్బారెడ్డి అలిగేషన్స్ ఎదుర్కొంటుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. పైగా ఈ ఇద్దరు నేతలు వైసీపీ అధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. ఈ ఇద్దరిని కార్నర్ చేసి..జగన్‌ను ఇరకాటంలో పెట్టేందుకు కూటమి స్కెచ్ వేస్తోందన్న టాక్ వినిపిస్తోంది. పరకామణి కేసు..ఇటు కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో రాబోయే రోజుల్లో ఎలాంటి డెవలప్‌మెంట్స్ ఉంటాయో చూడాలి.



# జగన్ కంచుకోటలో మౌనరాగం

**కడప :** జగన్ సొంత ఇలాకా. ఒకప్పుడు వైసీపీదే హవా. గత ఎన్నికల నుంచి సీన్ మారిపోయింది. తొలి గడప కడపలో టీడీపీ సత్తా చాటుతూ వస్తోంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ బై ఎలక్షన్‌లో కూడా వైసీపీ పట్టు నిలుపుకోలేకపోయింది. ఇక ఓటమి తర్వాత ఫ్యాన్ పార్టీ లీడర్లంతా గప్ చుప్ అయ్యారట. ఒకరిద్దరు నేతలు తప్ప..మిగతా లీడర్లు అంతా సైలెంట్‌గానే ఉండిపోతున్నారట. జగన్ కంచుకోటలో నేతల మౌనరాగమెందుకు? మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలను గాలికి వదిలేస్తే క్యాడర్ పరిస్థితి ఏంటివైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడప. రాష్ట్రమంతా ఒకఎత్తు.. కడప మాత్రం జగన్‌కు చాలా స్పెషల్. ఎందుకంటే అది ఆయన రాజకీయ క్షేత్రం. తాతలు, తండ్రుల కాలం నుంచి ఆధిపత్యం చలాయించిన ప్రాంతం. అధికారం ఉన్నా లేకున్నా జగన్ ఫ్యామిలీ, ఆయన అనుచరవర్గం గుప్పెట్లోనే ఉండేది కడప జిల్లా. కానీ గత ఎన్నికల్లో పవర్ పోయినప్పటి నుంచి పరిస్థితి మారిపోయింది. 2024లో ఓటమి తర్వాత..ఒకరిద్దరు మినహా కడప జిల్లాలోని మిగతా వైసీపీ లీడర్లంతా సైలెంట్‌గా ఉండిపోతున్నారట.అపొజిషన్ పార్టీ నేతలు కావాలనే సైలెంట్‌గా ఉంటున్నారా? లేక ఇప్పుడు లైమ్‌లైట్‌లో ఉండొద్దనే మౌనంగా ఉండిపోతున్నారా అన్న చర్చ జరుగుతోంది. ఉమ్మడి కడప జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 2014 నుంచి 2019 వరకు కడప జిల్లాలో మెజార్టీ స్థానాలు వైసీపీ ఖాతాలోనే ఉండేవి. 2014 ఎన్నికల్లో ఒక్క రాజంపేట మినహా అన్నింటా వైసిపి గెలిచింది. ఇక 2019 లో జిల్లా అంతా ఫ్యాన్ పార్టీ క్లీన్ స్వీప్. 2024లో ఉమ్మడి కడప జిల్లాలో మూడు సీట్లు మాత్రమే గెలిచింది వైసీపీ.సొంత జిల్లాలో ఓటమి కంటే నేతలు తన వెంట నిలబడకపోవడం జగన్‌కు నచ్చడం లేదట. పవర్‌లో ఉన్నప్పుడు అన్నీ అనుభవించి అధికారం కోల్పోగానే జిల్లా నేతలు పార్టీని గాలికొదిలేశారని క్యాడర్ గగ్గోలు పెడుతోంది. నడిపించే నేతల కోసం నియోజకవర్గాల్లోని క్యాడర్ ఆశతో ఎదురుచూస్తున్నారట. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తోంది. అయినా వైసీపీ అలర్ట్ అవ్వట్లేదన్న ఆరోపణలు సొంత పార్టీలో బలంగా వినిపిస్తున్నాయి.ఈ మధ్యే కడప జిల్లా అధ్యక్షుడిగా నియమించబడ్డ జగన్ మేనమామ రవీంద్రరెడ్డి, వెంపల్లి సతీష్ రెడ్డి మీడియాలో హడావుడికే సరిపోతున్నారట. ఇక కాంట్రవర్సీ కామెంట్స్‌తో అప్పుడప్పుడు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లైమ్‌లైట్‌లో ఉండే ప్లాన్ చేస్తున్నారట. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నా జమ్మలమడుగు వైసీపీ ఇంచార్జ్ ఎవరో తెగకపోవడంతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారట. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తాను జగన్ దగ్గర ఎక్కువ కనిపిస్తూ సొంత పనులతో బిజీగా మారారని అంటున్నారు.మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వయోభారంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి కబ్జా ఆరోపణలు ఫేస్ చేస్తూ సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా యాక్టీవ్‌గా పని చేయాలనుకంటున్నా లోకల్ పాలిటిక్స్ ఆమెకు హెడెక్‌గా మారాయట. ఇక రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఇద్దరూ జగన్‌కు మంచి ఫ్రెండ్స్. ఈ ఇద్దరు నేతలు ఔట్ ఆఫ్ స్టేషన్ అన్నట్లుగానే ఉంటున్నారట. ఇక పులివెందుల వ్యవహారాలు ఎంపీ అవినాశ్, జగన్ కనుసన్నల్లోనే నడుస్తున్నాయి.ఒక్కో నేత తీరు ఒక్కో రకంగా ఉండటంతో జిల్లా క్యాడర్ అయోమయంలో పడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న టైమ్‌లో నేతలు మౌనంగా అధినేతకు భారంగా మారిందట. ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో మరోమారు ఫ్యాన్ పార్టీ పేలవమైనా ప్రదర్శన ఖాయమని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారట. జిల్లాలో పార్టీని కాపాడాలని నేరుగా జగన్‌ను కలుస్తున్నారట లోకల్ లీడర్లు. కాస్త టైమ్ ప్లీజ్ అని జగన్ కార్యకర్తలను ఓదార్చే పని పెట్టుకున్నట్టు టాక్. లోకల్ దంగల్ స్టార్ట్ అయ్యేలోగా ఫ్యాన్‌కు రిపేర్ చేస్తారా లేదా చూడాలి.



# కామ్ గా మారిన గీత...

**కాకినాడ :** వైసీపీ నేత వంగా గీత ఎందుకో యాక్టివ్ గా లేరు. ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన వంగా గీత ఇప్పుడు రాజకీయంగా కామ్ అయిపోయారు. గత ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అక్కడ పవన్ కల్యాణ్ బరిలో ఉండటంతో వంగా గీతను పిఠాపురం ప్రజలు ఆదరించలేదు. నాడు ముఖ్యమంత్రి హోదాలో జగన్ తాము అధికారంలోకి వస్తే వంగా గీతను ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా చేస్తానని హామీ ఇచ్చినా వర్క్ అవుట్ కాలేదు. 2024 ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత వంగా గీత పెద్దగా కనిపించడం లేదు. అప్పుడప్పుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా పూర్తిస్థాయిలో యాక్టివ్ గా లేరన్నది వాస్తవం. 2019 ఎన్నికల్లో వంగా గీత కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఐదేళు బాగానే ఉన్నారు. అయితే ఆమెకు పార్లమెంటు కంటే శాసనసభలోకి ప్రవేశించాలన్న మక్కువే ఎక్కువ ఉంది. జగన్ కూడా పిఠాపురం నియోజకవర్గం కేటాయించడంతో పవన్ కల్యాణ్ తో హోరా హోరీ పోరాడారు. కానీ అవతల ఉన్నది పవన్ కల్యాణ్ కావడం, ఆయన అభిమానులు,సామాజికవర్గం ఓటర్లు పవన్ కు పక్కాగా ఓటేయడంతో వంగా గీత దారుణంగా ఓటమి పాలయ్యారు. ఇక పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని తన అడ్డాగా మార్చుకున్నారు. ఆయన వచ్చే ప్రతి ఎన్నికల్లోనూ పిఠాపురం నుంచి బరిలోకి దిగుతారు.. పవన్ కల్యాణ్ పై పోటీ చేసి గెలుపొందడం కష్టమేనని భావిస్తున్న వంగా గీత తనకు వేరే నియోజకవర్గాన్ని అప్పగిస్తే బాగుంటుందన్నఅభిప్రాయంలో ఉన్నట్లు కనపడుతుంది. ఇక్కడ మళ్లీ పవన్ పై పోటీ చేసినా గెలుపు అనేది చాలా వరకూ కష్టమే కావడంతో ఆమె మరొక నియోజకవర్గానికి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు. కానీ జగన్ నుంచి ఇప్పటి వరకూ దీనిపై క్లారిటీ రాకపోవడంతో వంగా గీత యాక్టివ్ గా లేరంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి తాను తప్పు చేశానా? అన్న అంతర్మధనంలో వంగా గీత ఉన్నట్లు తెలుస్తోంది. వంగా గీత పిఠాపురంలోనూ పెద్దగా యాక్టివ్ గా లేకపోవడానికి ఇదే ప్రధాన కారణమని చెబుతున్నారు.

## 'కాగ్' విశ్వసనీయతను కొనసాగిద్దాం

**అధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**

**5 వ ఆడిట్ దివస్ వేడుకలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ**



**(అంకుశం ప్రత్యేక ప్రతినిధి, అమరావతి, నవంబర్ 20):** కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విశ్వసనీయతను అందరం కలిసి కాపాడుకుందామని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ తెలిపారు. గురువారం విజయవాడంలో ఉన్న స్టాలిన్ బిల్డింగ్ 8లో 5 వ ఆడిట్ దివస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ మాట్లాడుతూ అధునాతన సాంకేతికతలైన ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి సేవలను పరిపాలనలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా ప్రజా వనరులను సక్రమంగా వినియోగిస్తూ పనిచేయాలన్నారు. సమాజంలో సమున్నత మార్పులకు నాయకత్వం వహించడం, విలువలు పునరుద్ఘాటించడం, విశ్వాసం, ఆవిష్కరణ, సుస్థిరత, జవాబుదారీతనం లక్ష్యంగా పనిచేయాలన్నారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభించిన తర్వాత పరిపాలన, పారదర్శకత, జవాబుదారీతనంలో కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్) పాత్రను, చేస్తున్న కషిని వివరించారు. కాగ్ ఆధ్వర్యంలోని ఇండియన్ ఆడిట్ అకౌంట్స్ డిపార్ట్ మెంట్ ప్రధానమైన ఆడిట్ బాధ్యతతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అకౌంట్స్ మరియు ఎన్ టైటిల్ మెంట్స్ విధులను సమర్థవంగా నిర్వహిస్తోందన్నారు. ఆడిట్ వ్యవస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను, అత్యున్నత ప్రమాణాలను కాపాడటంలో అధికారులు, సిబ్బంది చేస్తున్న కషిని అభినందించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి మార్గదర్శకంగా సమిష్టి లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగపరమైన విశ్వాసాన్ని నిలబెట్టడంలో అధికారులు, ఉద్యోగుల సమిష్టి కషి అవసరమని సూచించారు. పనిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, వినూత్న ఆడిట్ పద్ధతులను అవలంబిస్తూ ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుంటూ కాగ్ నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని ఉద్యోగులకు ఉద్బోధించారు. క్షుణ్ణమైన ఆడిటింగ్ ద్వారా ప్రజా ధనం సమర్థవంతంగా వినియోగించబడుతుందన్న విషయాన్ని ప్రజలకు, శాసనసభకు, కార్యనిర్వాహక వర్గాలకు వివరించాల్సిన అవసరాన్ని తెలిపారు. రాజ్యాంగ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు ప్రతి ఉద్యోగి గర్వపడాలన్నారు. డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఏఎంజీ%-%3) సుష్మా మాట్లాడుతూ భారత కంప్ట్రోలర్ మరియు ఆడిట్ జనరల్ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలు వ్యవస్థ నిర్మాణంలో గణనీయమైన పాత్ర పోషించనున్నాయని తెలిపారు. తమది చారిత్రాత్మకమైన సంస్థగా అభివర్ణించారు. 5 వ ఆడిట్ దివస్ వేడుకల్లో భాగంగా క్విజ్ పోటీలు, ఆర్ అండ్ ఐ వర్క్ షాప్, డ్రాయింగ్ పోటీలు, ఎయిమ్స్ ద్వారా వైద్య ఆరోగ్యంపై చర్చ, స్వయం ఆర్థిక వద్ధిపై చర్చలు, ఆడిట్ మరియు అకౌంట్స్ వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆడిట్ దివస్ వేడుకలు విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) ఆర్.శ్యామ్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అడ్మిన్) వి. లలిత్ కుమార్, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశాల్, నాబార్డ్ జీఎం మహేష్ సింగ్, ఆర్బీఐ డీజీఎం అనంతీ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్స్ విజయవాడ డైరెక్టర్ రమేష్ శ్రీకొండా తదితరులు పాల్గొన్నారు.

## బాబా బోధనలు మంచి పనుల కోసం ప్రేరణ ఇస్తూనే ఉంటాయి

-మొదటిపేజీ తరువాయి

చూసి ఇంకా ఎక్కువ మంచి పని చేయడానికి ప్రేరణ పొందటానికే వచ్చానని నితిన్ గడ్కరి తెలిపారు. సరళతను ప్రధానంగా ప్రస్తావిస్తూ, తాను ఇంజనీరు కానీ సాంకేతిక నిపుణుడు కానీ కాదని, మంచి విద్య, సత్సంగతి, సత్ప్రవర్తన ఇవే ఒక మనిషిని ఉత్తముడిగా తీర్చిదిద్దే మహత్తర గుణాలు అని అన్నారు. జీవితంలో శాంతి ఎంతో ముఖ్యమని, శాంతి ఉన్నచోట సమస్యలు సహజంగానే పరిష్కారాలు పొందుతాయని చెప్పారు. మనకు అవసరమైన దానికంటే ఎక్కువదే భగవంతుడు ప్రసాదించాడని, వర్తమానంలో జీవిస్తే ఆనందం లభిస్తుందని, భవిష్యత్తుపై ఆందోళన పెంచుకుంటే అసాంతి పెరుగుతుందని గుర్తుచేశారు. ఒక ప్రముఖ వ్యక్తి మాటలను స్మరించుకుంటూ, "ఆకలితో ఉన్న వ్యక్తికి ఆధ్యాత్మికతను బోధించకండి. ముందుగా సేవ చేయండి," అని చెప్పారు. మంచి ఆలోచనలు అన్నింటినీ మార్చగలవని, విజ్ఞానాన్ని సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా సంపదగా మార్చగలిగితేనే పేదరికాన్ని నిర్మూలించవచ్చని ఆయన వివరించారు.

## ఆపరేషన్ సంభవ్ సక్సెస్

-మొదటిపేజీ తరువాయి

ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు.

కాగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

**దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి మా వద్ద లేరు.. హైకోర్టుకు తెలిపిన పోలీసులు**

మావోయిస్టులు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుపర్చేలా పోలీసులను ఆదేశించాలంటూ దాఖలైన హెబియస్‌కార్పస్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. వారిద్దరూ తమ వద్ద లేరని పోలీసులు ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు. అరెస్టు చేసిన ఇతర మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినట్లు పేర్కొన్నారు.

దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ఆధారాలను కోర్టు ముందు ఉంచాలని పిటిషనర్లను హైకోర్టు ఆదేశించింది. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. ప్రెస్ స్టేట్‌మెంట్‌ను కోర్టు ముందు ఉంచుతామన్నారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

## మళ్లీ వానలు..

-మొదటిపేజీ తరువాయి

అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ఉపరితల ఆవర్తన ప్రభావంతో శనివారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది పశ్చిమ - వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఆ తదుపరి 48 గంటల్లో ఇది పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణిస్తూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు అవకాశం ఉందని చెప్పింది.

వరి కోతల నేపథ్యంలో ముందుగానే వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. అలాగే పండిన ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని వారికి స్పష్టం చేసింది. అత్యవసర సహాయం కోసం..

# నన్ను జాతీయస్థాయి నాయకుడిగా చేయాలని తపన పడుతున్న మాజీ ఎమ్మెల్యే సత్తికి ధన్యవాదాలు-ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 20:** పందలపాక లో జరిగిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ సభలో మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డిపై సెటైర్లు వేశారు MLA నల్లమిల్లి. ఈ సభలో ఆయన మాట్లాడుతూ..... గత హయాంలో మన నియోజకవర్గంలో ఆనాడు రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా, సీఎంఆర్ కొనుగోలు విషయంలో ఇబ్బందులు వచ్చినా ఏనాడు పట్టించుకోని వ్యక్తి సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆనాడు ఒక రైస్ మిల్లరు ఒక 50 రూపాయలు పెంచి ధాన్యం కొంటుంటే ఆరోజు రైస్ మిల్లర్ సంఘం అధ్యక్షుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బంధువు రేటు పెంచుకుంటే మీకు జరిమానా వేస్తామని బెదిరించినా నోరు మెదపని వ్యక్తి ఈ సూర్యనారాయణ రెడ్డి అలాంటి వ్యక్తి ఈరోజు సీఎంఆర్ కొనుగోలు గురించి మాట్లాడడం విడ్డూరం. పైగా దాన్ని ఏదో మోకాలుకి బోడిగుండుకి ముడిపెట్టినట్లు సామెత చందాన కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి ముడిపెట్టి మాట్లాడటం మరింత హాస్యాస్పదం. కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని ఈటీవీ వారు నిర్వహించారు. నేను సహకారం అందించాను. ఈ కార్యక్రమం ఒక్క అనపర్తి నియోజకవర్గానికి మాత్రమే పరిమితం కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి చోటా ఒకటే పద్ధతిలో నిర్వహిస్తారు. ఈటీవీ క్రెడిబిలిటీ గల సంస్థ. వారు వ్యాపార సంస్థల దగ్గరకు



వెళతారు, వ్యాపార సంస్థలకు వారి ద్వారా పబ్లిసిటీ వస్తుంది. ఈటీవీ వారికి వ్యాపార సంస్థలు స్పాన్సర్ చేస్తాయి. దాంట్లో నాకేంటి సంబంధం. నేనేదో డబ్బు వసూలు చేశానని క్రైంక చేసాననిమాజీ ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా ఉంది. పిచ్చి పీక్స్ కి వెళ్ళింది అనుకుంటే నిన్న మరింత పీక్స్ కి చేరిన సంఘటన ఒకటి జరిగింది. నిన్న నరేంద్ర మోడీ లాలూ ప్రసాద్ యాదవ్ గురించి జంగిల్ రాజ్ అని ప్రస్తావిస్తే ఇక్కడ మన మాజీ ఎమ్మెల్యే నరేంద్ర మోడీకి చేరే విధంగా ఒక వీడియో చేశారు. నన్ను జంగల్ రాజ్ అంటూ లాలూ ప్రసాద్ యాదవ్ తో మాజీ ఎమ్మెల్యే పోల్చడం జరిగింది. అంత పెద్ద నాయకుడితో నన్ను పోల్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. లాలూ ప్రసాద్ యాదవ్ గారు ఎక్కడ? నేను ఎక్కడ ఆయన ఒక 20 సంవత్సరాలు పాటు బీహార్ రాష్ట్రాన్ని పరిపాలించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన అంతటి నాయకుడితో నన్ను పోల్చినందుకు మాజీ ఎమ్మెల్యే కి ఈ సభ ద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. వారు ఎన్నికలకు ముందు నీకు సీటు ఇవ్వరు, సీట్ ఇచ్చినా గెలవవు అంటూ మాట్లాడేవారు. ఆయన తిట్లే నాకు దీవెనలా పనిచేశాయి. నేను గెలిచా. మళ్లీ నిన్నటి వీడియోలో నువ్వు 20–25 సంవత్సరాల వరకు గెలవవు అన్నారు దాన్ని మనం రివర్స్ లో తీసుకోవాలి. వారి తిట్లే నాకు దీవెనలు అని నేను ఎప్పుడూ భావిస్తున్నా. నేను నియోజకవర్గంలో మూలారెడ్డి అబ్బాయిగా సాధారణ వ్యక్తిని, ఒకసారి ఎమ్మెల్యేగా చేసిన నన్ను రాష్ట్ర స్థాయిలో నిలబెట్టిన ఘనత మాజీ ఎమ్మెల్యేదే. మళ్లీ నిన్నటి వీడియోలో ఈ వీడియోని నరేంద్ర మోడీకి పంపిస్తాను అన్నారాయన. నరేంద్ర మోడీకి రామకృష్ణారెడ్డి అనే ఎమ్మెల్యే ఎవరో తెలియకపోవచ్చు నన్ను నరేంద్ర మోడీకి పరిచయం చేయడానికి ప్రయత్నం చేస్తున్న సూర్యనారాయణ రెడ్డికి మరొక్క మారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నా స్థాయిని పెంచడం కోసం అనునిత్యం పనిచేస్తూ కృషి చేస్తూ ఒక విధంగా ఆయన మానసికంగా ఇబ్బంది పడుతూ కూడా నా పురోగతికి కృషి చేస్తున్న సూర్యనారాయణరెడ్డికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను.

# సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలం -సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి

## - గ్రంథ పఠనం ద్వారానే జ్ఞాన సముపార్జన సాధ్యం

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 20:** సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని, గ్రంథాలయాల వినియోగం ద్వారా పుస్తక పఠనం అలవర్చుకొని విజ్ఞానవంతులు కావాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్థానిక రత్నం పేట హైస్కూల్ ఆవరణలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గ్రంథాలయ అధికారి జి వి వి ఎన్ త్రినాథ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయ సందర్శన చేయడం, పుస్తక పఠనం ద్వారా మెరుగైన అభివృద్ధి సాధిస్తారని అన్నారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, వాటిని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా సృజనాత్మకత, ఆలోచన ధోరణి పెరుగుతుందన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని వచ్చే ఏడాదిలోగా పూర్తిచేసి వినియోగంలో తెచ్చేందుకు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. అలాగే రత్నంపేట హైస్కూల్ హెచ్ఎం పద్మావతి విద్యార్థుల కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు



చేయాలని కోరగా మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ నేటి యుగం సెల్ ఫోన్లకు బానిసల య్యారని, వాటిని విడిచిపెట్టి పుస్తక పఠనంపై దృష్టి సారించాలన్నారు. ఏ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు చదువుకునే విద్యార్థులకు ఉపయుక్తమైన సమాచారం దొరుకుతుందన్నారు. డిజిటల్ లైబ్రరీలు, ఈ- లైబ్రరీలు విజ్ఞానానికి బాగా ఉపయోగపడతాయి అన్నారు. రత్నంపేట హై స్కూల్ హెచ్ఎం ఎన్ ఎస్ పద్మావతి, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ ప్రజా గ్రంథాలయ



ఉద్యమ రూపశిల్పి అయ్యంగి వెంకట రమణయ్య అప్పట్లోనే గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించి స్థాపించారన్నారు. అనంతరం ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం పోటీలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, వార్డు కౌన్సిలర్ తోట అమ్మాజీ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

-డాక్టర్ విశాల ఫెర్రర్




**రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 20:** సమాజంలో బాలల పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్డిటి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాలా ఫెర్రర్ అన్నారు. బుధవారం రాప్తాడు మండలం పంగల్ రోడ్డు సమీపంలోని స్థానిక ఆర్.డి.టి సమ్మిళిత ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి అనంతపురము జిల్లాను బాలల స్నేహ జిల్లా గా చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణ కుమారి, విభిన్న ప్రతిభావంతుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన, ఆర్.డి.టి డైరెక్టర్స్ మహమ్మద్ రఫీక్, శోభారాణి హాజరయ్యారు. డాక్టర్ విశాల ఫెర్రర్ మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద అని, బాలలు తమ హక్కులను, భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిషత్తు లో ప్రతి ఒక్కరు అత్యున్నత స్థాయికి ఎదగాలన్నారు. తెలుపుతూ ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ బాలల దినోత్సవ థీమ్ అయిన ఎవరి చైల్డ్ ఎవరి రైట్, మై డే మై రైట్స్ ను ప్రస్తావిస్తూ "ప్రతి పిల్లవాడి హక్కు ప్రతి రోజూ గౌరవించబడాలి. పిల్లలు సురక్షితంగా, రక్షితంగా, గౌరవంతో పెరిగే వాతావరణం కల్పించాలన్నారు. ఆర్ డి టి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాలలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేసి, పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం, ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనకు శ్రద్ధ చూపడం ఎంతో అభినందనీయం అని ప్రశంసించారు. చివరిగా చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటిలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.టి కోఆర్డినేటర్స్ ఆదినారాయణ, హనుమంతు, కౌన్సిలర్ చరిత ఫెర్రర్, ప్రిన్సిపాల్ ఎర్రిస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయండి

- వారికి అన్ని సౌకర్యాలు ఉండాలి
- ఎక్కువ మందికి ఉపాధినిచ్చే విధంగా దృష్టి సారించాలన్న ఎమ్మెల్యే

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 20:** ఇటీవల అనంతపురం నగరంలో శంకుస్థాపన జరిగిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఫోకస్ చేశారు. నగరంలోని సిరికల్చర్ కార్యాలయ ఆవరణంలో ఈనెల ఫ్లాంటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మొత్తం 4ఎకరాల విస్తీర్ణంలో 16 కోట్లతో ఇక్కడ పార్క్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేశారు. ఈనేపథ్యంలో ఇక్కడ భవనాల నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్కడ ఎలాంటి భవనాలు నిర్మిస్తున్నారన్న దానిపై ఆరా తీశారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి అన్ని సౌకర్యాలు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి




సూచించారు. అలాగే ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు చేపట్టాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా చూడాలన్నారు. దీంతో పాటు పలు అంశాలపై అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ దేవకాంతమ్మ, అధికారులు విశ్వ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తాపేశ్వరం హై స్కూల్లో కార్తీకమాస ఆఖరి రోజు వనసమారాధన లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 20:** మండపేట మండలం తాపేశ్వరం పోలిశెట్టి సత్తిరాజు భూషణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం విద్యార్థులకు కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త, పాఠశాల కమిటీ కోప్టెడ్ మెంబర్ నల్లమిల్లి విజయభాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ పిఏంసి చైర్మెన్ వాసంశెట్టి వీరాంజనేయులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ తాపేశ్వరం పాఠశాల నిర్వహణ బాగుందని కొనియాడారు. అన్ని స్కూల్ లో పిల్లలు తగ్గుతున్నా తాపేశ్వరం పాఠశాల లో 400 మంది విద్యార్థులు కొనసాగటం చాలా అభినందనీయం అన్నారు. భాస్కర్ రెడ్డి సతీమణి అన్నపూర్ణ విద్యార్థులకు యోగా పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు విజయ



భాస్కర్ రెడ్డి భోజనాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును ఉపాధ్యాయులు సత్కరించారు. సాంస్కృతి కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం వాకడ వెంకట రమణ, వాగ్దేవు శ్రీనివాస్, సంబర నాగేశ్వర రావు, గణిత ఉపాధ్యాయులు శాస్త్రి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమాస్తుల కేసు.. సీబీఐ కోర్టుకు హాజరైన జగన్



**హైదరాబాద్:** వైకాపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ అక్రమాస్తుల కేసులో హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ఆయన ప్రత్యక్షంగా హాజరవ్వాలని ఇటీవల సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో 2013 సెప్టెంబరు నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు.

## సిపిఐ రామకృష్ణ కుమార్తెను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు నాయుడు





**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 20:** సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ సుజాత దంపతుల ఏకైక కుమార్తె సాయి లీల, సాయి కృష్ణ లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. వీరి వివాహం ఈనెల 16వ తేదీ విజయవాడ నగరంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్లో జరిగింది. ఆరోజు ముఖ్యమంత్రి హైదరాబాదులో ఉండటంతో హాజరు కాలేకపోయారు. దీంతో ఈరోజు పుట్టపర్తి, కడప పర్యటన పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి , బుధవారం రాత్రి పది గంటల సమయంలో తాడేపల్లిలోని అమరావతి ఐకాన్ టవర్స్ లో నివసిస్తున్న రామకృష్ణ నివాసానికి చంద్రబాబు విచ్చేశారు. నూతన దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి, సుమారు 20 నిమిషాల పాటు రామకృష్ణ కుటుంబ సభ్యులతో గడిపారు. ఆయన వెంట రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు.

## పుట్టపర్తి శాంతి భవన్ లో రాష్ట్ర మంత్రులు జనార్ధన్ రెడ్డి కందుల దుర్గేష్ లకు స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.





**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి నవంబర్ 20 :** పుట్టపర్తికి భగవాన్ శ్రీ సత్యసాయి శతజయంతోత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి గురువారం పుట్టపర్తి శాంతి భవన్ లో పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి గారు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , మంత్రులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజవర్గం లో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డినీ ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి నియోజవర్గం లో పుట్టపర్తి అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజవర్గం లో కొన్ని ప్రాంతాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసే విధంగా తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి కందుల దుర్గేష్ ను కోరారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సునీల్ రెడ్డి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 20:** వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆ పార్టీ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి చింతా సునీల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం తాడేపల్లి లో జగన్మోహన్ రెడ్డి ని కలవడం జరిగిందని ఎంతో ఆప్యాయంగా పలకరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారని సునీల్ రెడ్డి చెప్పారు.



## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో గణేష్ వార్షికోత్సవ కార్యక్రమం

**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 20:** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి ఆధ్వర్యం లో గణేష్ విగ్రహానికి శత వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఈ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ సాయి నాథ్ ట్రస్ట్ బృందం, కె మల్లికార్జున, కళాశాల అభివృద్ధి కమిటీ బండి వేణుగోపాల్, వనిత, సునీత, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# రహదారులు విస్తరణకు నిధులు ఇవ్వండి






- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలిసిన మంత్రి సవిత
- పలు జాతీయ రహదాలను విస్తరించాలని వినతిపత్రం అందజేసిన మంత్రి సవిత

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి నవంబర్ 20** :సత్యసాయి జిల్లాలోని పెనుగొండ నియోజకవర్గం ఇతర ప్రాంతాల్లో జాతీయ రహదారులు విస్తరించాలని అందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ కు వినతిపత్రం అందజేశారు శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి విచ్చేసిన కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ గారిని కలిసి వినతి పత్రం అందజేసిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత లి . ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలో మరియు హిందూపురం పార్లమెంటు పరిధిలో శరవేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి జరుగుతొందని తెలిపారు. ఇందువల్ల ముదిగుబ్బ నుంచి పెనుకొండ పావగడ మీద నుంచి చెలికెరీ గ్రామం వరకు వెళ్లే ఇంటర్ స్టేట్ రహదారిని విస్తరించాలని, అదేవిధంగా సోమందేపల్లి నుండి హిందూపురం , దొడ్బల్లాపురం మీదుగా యాలహంక వరకు వెళ్లే రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా విస్తరించాలని,హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లే ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిని ఆరు లైన్ల రహదారిగా విస్తరించాలని కేంద్రమంత్రికి వినతి పత్రం అందచేసిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు శ్రీమతి సవిత లి . ఈ కార్యక్రమంలో సమాచారం మంత్రులు ,శాసన సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రహదారులను అనుసంధానం చేయండి

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఎమ్మెల్యే పరిటాల సునీత
- అనంతపురం-ఎగువపల్లి రోడ్డు విస్తరణ గురించి ప్రత్యేకంగా ప్రస్తావన
- కుటుంబ సభ్యులతో కలిసి బాబా మహాసమాధిని దర్శించుకున్న సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 20:** ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని రహదారిని కర్ణాటకతో అనుసంధానించేలా విస్తరించాలని కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గురువారం పుట్టపర్తి వచ్చారు. ఈనేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన సహచర ప్రజా ప్రతినిధులతో పాటు ఆయనతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అలాగే గత కొన్ని సంవత్సరాలనుంచి సమస్యగా ఉన్న అనంతపురం-ఎగువపల్లి రహదారి గురించి ప్రత్యేకంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతపురం నుంచి తగరకుంట మీదుగా ఎగువపల్లికి వెళ్లే రోడ్డు తగరకుంట నుంచి ఎగువపల్లి వరకు 20కిలోమీటర్ల రోడ్డును ఐ.ఎస్.సి పథకం క్రింద డబుల్ లైన్ గా విస్తరించాలన్నారు. ఇందుకోసం 35కోట్ల రూపాయలు నిధులు అవసరమవుతాయని.. వాటిని మంజూరు చేయాలని కోరారు. ఈ రహదారి విస్తరణ వలన ఇటు ఏపీ, అటు కర్ణాటక ప్రాంతాల్ని అనుసంధానం చేసినట్టు అవుతుందన్నారు. దీనిపై కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇవ్వగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత తన కుటుంబసభ్యులతో కలిసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. సాయి కుల్వంత్ మందిరంలోని మహా సమాధి చెంత నిర్వహించిన కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. తమ కుటుంబ సభ్యులకు బాబా అంటే ఎంతో ఇష్టమైన దైవంగా కొలుస్తున్నారన్నారు. ఆ మహానీయుని శత జయంతి వేడుకల్లో మహాసమాధిని దర్శించుకోవడం చాలా అనందంగా ఉందన్నారు...

## ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతల కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి మంత్రి, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 20:** తెలుగు దేశం పార్టీ నాయకులంతా ఒక చోట చేరడం సంతోషంగా ఉంది మన అనే వాళ్ళు అందరినీ ఒక చోట చేర్చే కార్తీక వన సమారాధనలు మరింత సంతోషంగా జరగాలి అవనిగడ్డ నియోజకవర్గం అంటేనే మొదటి నుంచి టీడీపీకి కంచుకోట పార్టీ అభ్యర్థిగా ఎవర్ని నిలబెట్టినా గెలిపించారు.. ఇప్పుడు కూటమి అభ్యర్థిని కూడా అదే స్ఫూర్తితో గెలిపించారు. తెలుగువారి ఆత్మాభిమానం నినాదంతో ఏర్పడి ఆత్మవిశ్వాసంతో ముందుకు కదులుతున్నాం. టీడీపీని దెబ్బతీయాలనే లక్ష్యంతో రాష్ట్రాన్ని ముక్కలు చేశారు. మనం అధికారంలోకి వచ్చేసరికి ముఖ్యమంత్రి కూర్చోడానికి కుర్చీ కూడా లేని పరిస్థితి కల్పించారు. అయినా పట్టుదలతో రాష్ట్రాన్ని సంక్షేమాభివృద్ధిలో పరుగులు పెట్టించాం. 2019- 24 మధ్య జగన్ వచ్చి అభివృద్ధి లేకుండా చేశాడు. పరిశ్రమలు తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేశాడు. పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టాలంటే భయపడే పరిస్థితి కల్పించారు సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి దూరం చేశారు ఎప్పుడు టిడిపి ఓడిపోయిన ప్రతిసారి రాష్ట్రం ఘోరంగా నష్టపోతుంది. అందుకు గత ఐదేళ్ల పాలన ప్రత్యక్ష నిదర్శనం. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని 94 శాతం సీట్లతో గెలిపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 64 లక్షల మందికి నాలుగువేల రూపాయలు చొప్పున పించను అందిస్తున్నాం. నిన్ననే అన్నదాత సుఖీభవ పథకంతో రెండో విడత 7000 చొప్పున అందించాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ మేరకు కృషి చేస్తున్నాం. విశాఖ సదస్సులో 13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. గూగుల్ డేటా సెంటర్లో విశాఖపట్నంలో ఏర్పాటు కాబోతోంది. జల జీవన్ మిషన్ ద్వారా జిల్లాలో అన్ని గ్రామాలకు తాగు నీరు ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేసుకోవడం ద్వారా మాత్రమే భవిష్యత్తు కాపాడుకోగలం గ్రామ మండల పార్లమెంటు స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసుకుందామని ఇంచార్జి మంత్రి మరియు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, వచ్చేంద్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, అవనిగడ్డ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్, బొబ్బా రాజశేఖర్ గారు, తుమ్మల చౌదరి బాబు, కొల్లూరి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు తీసుకెళ్లాలి

- : వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 20 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోలివ్యవసాయ అనుబంధ రంగాలలో పథకాలు, కార్యక్రమాలను ఎలా అమలుచేయాలనే విషయమై సాంకేతికతను అందిపుచ్చుకుని క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు తీసుకెళ్లాలని, ఆయా శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు వ్యక్తిగతంగా ఆవిష్కరణలు తీసుకువచ్చేలా పనిచేయాలన్నారు. రబీ 2025లో సాధారణ సాగు విస్తీర్ణం 1,07,261 హెక్టార్లు ఉండగా, ఇప్పటివరకు 43,348.2 హెక్టార్లలో పంటలు సాగు చేయగా, 39 శాతం పంటల సాగు జరిగింది. ప్రస్తుతం జిల్లాలో 36,651 మెట్రిక్ టన్నుల యూరియా, డిఏపి, ఎరువులు అందుబాటులో ఉండగా, అందులో 8,726 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వుంది. క్షేత్రస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, అలాగే ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు వివరాలను ఐఎఫ్ఎంఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. అలాగే రైతు సేవ కేంద్ర సిబ్బంది అన్ని పంటలకు ప్రాంతీయ మార్కెట్ ధరలను సీయం ఆప్ లో నమోదు చేసే విధంగా మార్కెటింగ్ శాఖ వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎంఎఫ్ఎంఈ పథకం కింద 400 లక్ష్యాన్ని కేటాయించడం జరగగా, ఇప్పటివరకు 33 దరఖాస్తులను మంజూరు చేయడం జరిగిందని, అగ్రికల్చర్, ఫిషరీస్, పశుసంవర్ధక, తదితర శాఖల అధికారులు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘంలతో సమావేశం నిర్వహించాలని, ప్రతి సోమవారం సంబంధించిన నివేదికను అందించాలన్నారు
- ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, డిసిఓ అరుణ కుమారి, ఆత్మా పీడీ పద్మలత, ఎల్డిఎం నరేష్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం అనురాధ, మార్కెటింగ్, ఫిషరీష్, పశుసంవర్ధక శాఖ జెడి, ఆయా శాఖల అధికారులు, ఎఫ్పిఓలు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు





**అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 20:** తిరుమల శ్రీవారిని ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అచ్చెన్న దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ జీ కి ప్రణామములు తెలిపిన చేనేత నేత గిర్రాజు నాగేష్



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 20:** భారత ప్రధాని పుట్టపర్తి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ ప్రధాని రాకకు సంతోషం వ్యక్తం చేశారు. ఆయనకు గౌరవ పూర్వకముగా ప్రణామములు చేశారు.సత్య సాయి బాబా 100 జయంతి వేడుకలలో పాల్గొనడం కోసం పుట్టపర్తి విచ్చేయడం అదృష్టం గా భావిస్తున్నామన్నారు.


## సప్పా ఎక్స్ లెన్స్ అవార్డు అందుకున్న శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు సుబ్బారెడ్డి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 20:** అనపర్తి శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షునిగా సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న పడాల సుబ్బారెడ్డి కి నటరాజ నృత్య నికేతన్ సాంస్కృతిక సంస్థ"సప్పా ఎక్స్ లెన్స్"అవార్డు-2025(రాజమహేంద్రవరం) ప్రకటించింది. అనపర్తి శ్రీ రామకృష్ణా సేవా సమితి గత 23 ఏళ్ళుగా వివేకానంద భావాజాలాన్ని యువత, విద్యార్థులకు అందిస్తూ వారిలో చైతన్యాన్ని జాగృతి పరుస్తుంది.వ్యక్తిత్వ వికాస సదస్సులు, టాలెంట్ టెస్టులు,రక్త దాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. వివిధ రంగాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్న స్ఫూర్తి ప్రదాతలను స్వామి వివేకానంద పురస్కారాలతో సత్కరిస్తూ,సమాజ అవసరాలకు అనుగుణంగా వివిధ సందర్భాలలో సమితి తమ పరిధిలో చేయూత అందించడం జరుగుతుంది. కాగా పురష్కారానికి ఎంపికైన పడాల సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, అనపర్తి ప్రాంతీయ కోళ్ళ రైతుల సంక్షేమ సంఘం అద్యక్షులు, కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ సభ్యులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 23 న రాజమహేంద్రవరం లో సంస్థ వ్యవస్థాపకులు, విఖ్యాత నాట్య పండితులు డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలో ఈ పురస్కారం అందజేయనున్నట్లు దుర్గా ప్రసాద్ తెలిపారు.

## ప్రతి ఇంటా చెత్త సేకరణ కచ్చితంగా చేయాలి

-జడ్పీ సీఈఓ శివశంకర్



**రాప్తాడు, అంకుశం న్యూస్ నవంబర్ 20:** గ్రామాల్లో ప్రతిరోజు ప్రతినిటా చెత్త సేకరణ ఖచ్చితంగా జరగాలని జెడ్పి సీఈఓ శివశంకర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

మండలంలోని పుల్లలరేవు గ్రామ పంచాయతీలో బుధవారం ఇంటి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా డస్ట్ బిన్నులు ఉపయోగించి పంచాయతీ కార్మికులు వచ్చినప్పుడు వారికి ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరించేటప్పుడు ప్రజలతో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. అదేవిధంగా సర్పంచు, పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో చెత్తతో సంపదను సృష్టించేలా వర్మీ కంపోస్టు ఎరువును తయారుచేసి విక్రయించాలన్నారు. దీని ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి. విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ అచ్యుతానందబాబు, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ యువ నేత సందా రాఘవ జన్మదిన వేడుకలు ! అనాధ ఆశ్రమం లో అన్నదానం !



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 20:** ధర్మవరం టీడీపీ యువ నేత సందా రాఘవ పుట్టినరోజు సందర్బంగా గురువారం ధర్మవరం లో సందా రాఘవ అభిమానులు పలువురు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కొత్త పేట ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురు ఉచిత నేత్ర వైద్య శిబిరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. పేదలకు అన్నదానం కార్యక్రమం కూడా చేపట్టారు.గొట్లూరు అనాధ ఆశ్రమం లో కదిరి గేటు ఆనంద్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గోగుల ఆనంద్, నవీన్, రాజు, భాష హాజీ వలి, రాజు, జగదీష్, శివ, యస్వంత్, కార్తీక్, తదితరులు సందా రాఘవ అభిమానులు పలువురు పాల్గొని అన్నదానం చేశారు.ఈ సందర్బంగా ఆశ్రమం ఫౌండర్ ఎల్. పి. చంద్ర దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సందా రాఘవ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.